# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 122 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 30 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

**3న డిప్యూటీ సీఎం షెడ్యూల్ ఖరారు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

జగిత్యాల, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు.

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన తిరుమల

**పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం**

**భారీగా పూల అలంకరణలతో మెరిసిపోతున్న తిరుమల క్షేత్రం**

**డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు టోకెన్లు ఉన్నవారికే అనుమతి**

**సామాన్య భక్తుల కోసమే 20 గంటల దర్శన సమయం కేటాయింపు**

**భక్తులకు ఇబ్బంది లేకుండా 3 వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత**



**తిరుమల, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం)**

కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో అత్యంత విశిష్టమైన వైకుంఠ ఏకాదశి పర్వదినానికి తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పించనున్నారు. ఆలయాన్ని అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు టీటీడీ ఉద్యానవన విభాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. సుమారు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల పండ్లు, 4 లక్షల కట్ ఫ్లవర్స్‌తో ఆలయ ప్రాంగణాన్ని అద్భుతంగా అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో తిరుమల కొండలు మెరిసిపోతున్నాయి.దర్శన ఏర్పాట్లపై టీటీడీ కీలక నిబంధనలను విధించింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు కేవలం ముందుగా టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే దర్శనానికి అనుమతిస్తారు. ఎలాంటి టికెట్లు లేని భక్తులు జనవరి 2 నుంచి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవచ్చు. దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును, ప్రింటెడ్ టోకెన్లను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. భక్తుల ప్రవేశం కోసం కృష్ణతేజ, ఏటీజీహెచ్, శిలాతోరణం పాయింట్ల వద్ద ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఏకాదశి రోజున దాదాపు 70,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తెలిపారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఏకంగా 20 గంటల పాటు దర్శన సమయాన్ని కేటాయించామన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే వారికి శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పానీయాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. భద్రత పరంగా 3,000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపు ఉదయం స్వర్ణ రథోత్సవం, మరుసటి రోజు చక్రస్నానం కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి.

# ఈసారి ఎదురుదాడే!

## అసెంబ్లీ సమావేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకపడొద్దు

**మంత్రులు, ప్రభుత్వ విప్‌లు అటాక్ మోడ్‌లోకి రావాలి**

**నదీ జలాలు, పాలమూరు-రంగారెడ్డిపై ప్రజలకు వాస్తవాలు వివరించాలి**

**పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ హయాంలో ఏం జరిగిందో చెప్పాలి**

**సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం**

**సభకు రమ్మని మనమే కేసీఆర్‌ను అడిగాం..ఆయన వస్తే కథలు చెప్తారు**

**ఆ కథలే వాస్తవాలని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తారు.. అలా జరగడానికి వీల్లేదు**

**అందరూ నోట్స్ తయారు చేసుకుని చర్చల్లో పాల్గొనాలి.. బీఆర్ఎస్ అబద్ధాలను తిప్పికొట్టాలి**

**ప్రతి ప్రశ్నకూ సమాధానమివ్వాలన్న సీఎం.. ఎవరూ గైర్హాజరు కావొద్దని సూచన**



**హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం)**

కృష్ణా నదీ జలాల పంపిణీ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల విషయంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, రెండేళ్ల నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల హయాంలో ఏం జరిగిందనే వాస్తవాలను అసెంబ్లీ వేదికగా ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వ విప్‌లకు సూచించారు. వాస్తవాలు తమకే అనుకూలంగా ఉన్నందున, ప్రజలకు ఆ వాస్తవాలను వివరించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకపడొద్దని చెప్పారు. ఈసారి జరిగే సమావేశాల్లో అధికార పక్షంగా అటాక్ (దాడి) మోడ్‌లోకి రావాలంటూ దిశానిర్దేశం చేశారు. సోమవారం తొలిరోజు అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత తన చాంబర్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో ఆయన దాదాపు 35 నిమిషాల పాటు సమావేశమయ్యారు. శాసనసభలో వ్యవహరించాల్సిన తీరు, ప్రతిపక్షాలకు దీటుగా ఇవ్వాల్సిన సమాధానాలపై మార్గదర్శనం చేశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం..'పాలమూరు-రంగారెడ్డి, కృష్ణా నదీజలాల పంపిణీ విషయంలో మనమే కేసీఆర్‌ను సవాల్ చేశాం. అసెంబ్లీకి వస్తే అన్నీ చర్చిద్దామంటూ ఆహ్వానించాం. ఇప్పుడు ఆయన వస్తాడో రాడో తెలియదు. ఒకవేళ వస్తే కథలు చెప్తారు. ఆ కథలే వాస్తవాలుగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తారు. అలా జరగడానికి వీల్లేదు. ప్రజలకు ఆ భావన కలగకూడదు. బీఆర్ఎస్ అబద్ధాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలి. ఇందుకు అందరూ సిద్ధం కావాలి..' అని సీఎం చెప్పారు.

**అబద్ధాలు, అన్యాయం వారి విధానం**

బీఆర్ఎస్ చేసే రాజకీయం అందరికీ తెలుసునని, అబద్ధాలు ఆడి ప్రజలను నమ్మించడమే కాకుండా అన్యాయంగా వ్యవహరించడం వారి విధానమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించినట్టు తెలిసింది. 'ఉనికిని కాపాడుకునేందుకు ఆ పార్టీ పడరాని పాట్లు పడుతోంది. అందుకే గతంలో మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వకుండా, ఇప్పుడు వాళ్లకు అవకాశం కావాలని అడుగుతోంది. బీఆర్ఎస్ చెప్పాలనుకున్నది చెప్పనివ్వకుండా ప్రభుత్వం అడ్డుకుందనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ డిమాండ్

..మిగతా 2లో



## అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**హాజరైన సీఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్**

**కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు**

**కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు**

**కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు**

**అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు**

**హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం)**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది.

# తిరుమల శ్రీవారి సేవలో సీఎం రేవంత్‌రెడ్డి



**తిరుమల డిసెంబర్ 29 (నమస్తే ఉదయం)**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమలలో వైకుంఠద్వార దర్శనాలు సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల నుంచి ప్రారంభమయ్యాయి. రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ఉత్తర ద్వారం గుండా బయటకు వచ్చారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఆయనకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు.



# వ్యక్తిగత రక్షణకు కరాటే ఉపయోగం





అమీర్ పేట్‌లో జరిగిన కరాటే క్యాంపు లో పాల్గొన్న కోచ్ లు, విద్యార్థులు

రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం) : వ్యక్తి గత రక్షణ, ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని కరాటే బ్లాక్ బెల్ట్ గ్రహీత మాస్టర్ శ్రీనివాస్ అన్నారు. వారియర్స్ కరాటే ఇంటర్నేషనల్ కు చెందిన మాస్టర్స్ చీఫ్ ఎగ్జామినర్ బి. ఇంద్రసేన, మేనేజింగ్ డైరెక్టర్ పి.బాలేశ్వర్, ఎగ్జామినర్ టి.నందులాల్ ఆధ్వర్యంలో అమీర్ పేట్ శివాజీ గార్డెన్స్ లో మూడు రోజుల పాటు క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపులో బ్లాక్ బెల్ట్, బ్రౌన్ బెల్టు విద్యార్థులు పాల్గొన్నారు. వారికి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ విక్రమ్, మల్లేశ్, వాజిద్, ధనరాజ్, యాదగిరి లు పాల్గొన్నారు.

# ఈసారి ఎదురుదాడే!

మొదటి పేజీ తరువాయి...

మొదలుపెట్టారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కృష్ణా నది కింద ఉన్న ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమేకాకుండా, అసెంబ్లీలోనూ తీవ్రస్థాయిలో ఎండగట్టాలి. సుప్రీంకోర్టుకు ఇచ్చిన డాక్యుమెంట్లలో 7.1 టీఎంసీలు మాత్రమే చాలని ఏ విధంగా పేర్కొన్నారో నిలదీయాలి. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు గత కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమై దాదాపు పూర్తి కావొచ్చినా.. వాటిని కూడా మొత్తం పూర్తి చేయకుండా పాలమూరు జిల్లాపై బీఆర్ఎస్ సర్కారు కక్ష పూరితంగా వ్యవహరించిన అంశాన్ని ఎండగట్టాలి.

**పూర్తి అథారిటీ, లెక్కలతో జవాబులివ్వాలి**

పూర్తి అథారిటీ (సాధికారికంగా), లెక్కలతో సహా బీఆర్ఎస్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలి. ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధం కావాలి. బీఆర్ఎస్‌తో సహా ఏ పార్టీ సభ్యుడు అడిగిన ఎలాంటి సందేహానికైనా జవాబిచ్చేలా ఉండాలి. సబ్జెక్టుల వారీగా సిద్ధం కావాలి. ప్రతి అంశంపై నోట్స్ తయారు చేసుకోవాలి. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇవ్వాలి. సమగ్రంగా చర్చలో పాల్గొనాలి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రతిపక్షాలను కట్టడి చేయాలి. 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు ఎమ్మెల్యేలు ఎవరూ గైర్హాజరు కాకూడదు. ఈ మేరకు మంత్రులు, విప్‌లు సమన్వయం చేయాలి. కృష్ణా జలాలపై చర్చ జరగనున్నందున నది పరీవాహక ప్రాంతం పరిధిలోనికి వచ్చే ఎమ్మెల్యేలు ధీటుగా సమాధానమిచ్చేందుకు సిద్ధం కావాలి..' అని సీఎం సూచించినట్టు సమాచారం.



కుస్తీ పోటీలలో విజేతలైన వారితో నిర్వాహకులు

# కుస్తీ పోటీల విజేత సాయిల్ సింగ్

## బహుమతులను ప్రదానం చేసిన బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్



రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం) : ప్రాచీన కాలం నుంచి వస్తున్న భారతీయ క్రీడలలో ఒకటైన కుస్తీ పోటీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. అత్తాపూర్ సర్కిల్ రాంబాగ్ రామాలయ మైదానంలో నాలుగు రోజుల పాటు జరిగిన సర్దార్ వల్లభాయి పటేల్ 7వ కేసరి కుస్తీ పోటీలు ఆదివారం రాత్రి ముగిసాయి. ఈ పోటీలను జై భవానీ వ్యాయమశాల నిర్వాహకులు గౌరిగె రాజు పహిల్వాన్, బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, వై.శ్రీధర్లతో పాటు మరి కొందరి తో కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు కమల్ సింగ్ పహిల్వాన్, ఎస్ విజయ్ కుమార్, మేకల వనితా దామోదర్ రెడ్డి, ఎం భాస్కర్ గౌడ్, డి.సత్యనారాయణ ముదిరాజ్, ఎస్ వెంకటేశ్, ఆర్ వినయ్ కుమార్, జి. లఖన్, ఎస్ మణికంఠ, టి గురుగోదలి, రూపేశ్, అర్జున్ పహిల్వాన్ యాదవ్, పోటెల్ సదానంద్ యాదవ్, జైహింద్ యాదవ్ ప్రహిల్వాన్, పోటెల్ శ్రీనివాస్ యాదవ్, మ్యాడం రామేశ్వర్ రావు, మ్యాడం మదుసూదన్, ఎం బాలను బ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

**టైటిల్ విజేత సాయిల్ సింగ్:**

సర్దార్ వల్లభాయి పటేల్ 7వ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో దూల్ పేట రహీంపుర కు చెందిన సాయిల్ సిం గ్ విజయం సాదించి టైటిల్ ను గెలుచుకున్నారు. అతనికి రూ.20 వేల ప్రైజ్ మనీ తో పాటు గధా ను బహుకరించారు. ద్వితీయ స్థానంలో పాతబస్తీ గంగపుత్ర సంఘం వీరాభిమాన్యు తాలీమ్ కు చెందిన మహేందర్ నిలిచాడు. ఆయనకు రూ.10 వేల బహుమతిని అందజేశారు. బాల్ కేసరి టైటిల్ ను దూల్ పేట్ కు చెందిన ధనరాజ్ సింగ్ గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో యూసుఫ్ గూడ కేవీబీఆర్ స్టేడియం కు చెందిన శివకుమార్ నిలిచారు. సర్దార్ వల్లభాయి పటేల్ బాలికల కేసరి టైటిల్ ను యూసుఫ్ గూడ కు చెందిన హరిప్రియ గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో కాటేదాన్ కు చెందిన అనిత గోవింద్ రామ్ విజయం సాదించారు.

**గౌరిగె రాజు పహిల్వాన్ కు అభినందనల వెల్లువ :**

రాంబాగ్ రామాలయం మైదానంలో కుస్తీ పోటీలను నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తున్న గౌరిగె రాజు పహిల్వాన్ ను పలువురు అభినందనలతో ముంచెత్తారు.



డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందచేస్తున్న పి జీవన్ దాస్, సూర్యం, రాజ్ కుమార్ లు



వినతి పత్రం అందచేస్తున్న పెండ్యాల శ్రీధర్

# రాజేంద్రనగర్‌లోనే సర్కిల్ కార్యాలయం ఉండాలి

రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని రాజేం ద్రనగర్ లోనే ఉంచాలని కోరుతు సోమవారం జరిగిన ప్రజావాణి లో పలువురు డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి కి వినతి పత్రాలు అందజేశారు. శివరాంపల్లి కి చెందిన పి. జీవన్ దాస్, ప్రేమావతిపేట్ కు చెందిన గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, బుద్వేల్ కు చెందిన పెం డ్యాల శ్రీధర్ లు వేర్వేరు వినతి పత్రాలు అందజేశారు.

# వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలిక

## ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన



రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం) : ఇంటి ముందు ఆడుకుంటున్న మూడు సంవత్సరాల నిత్యశ్రీ అనే బాలిక ను వీధి కుక్కలు తీవ్రంగా కరువడంతో ఆ బాలిక ముఖంపై 30 కుట్లు పడ్డాయి. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన వివరాలు బాలిక తండ్రి గోపాల్ కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నాయి. అత్తాపూర్ వాసేదేవరెడ్డినగర్ లో నివాసం ఉండే గోపాల్ కుమార్తె నిత్యశ్రీ (3) గత బుధవారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటుంది. అదే సమయంలో వీధి కుక్కలు ఆ బాలిక పై దాడి చేసి మ ఖాన్ని తీవ్రంగా కరిచాయి. పాప అరుపులకు తల్లి బయటకు రావడంతో కుక్కలు బాలికను వదిలి పారి పోయాయి. తీవ్రంగా గాయపడ్డ నిత్యశ్రీ ని చికిత్స నిమిత్తం నీలోఫర్ ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్లు బాలిక ముఖంపై 30 వరకు కుట్టు వేశారు. ప్రస్తుతం బాలిక పరిస్థితి బాగానే ఉందని డాక్టర్లు చెబుతున్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

## ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం): జిల్లాలో యూరియా కొరత లేదని జనగామ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లావ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తిస్థాయిలో కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని యూరియా పంపిణీ కేంద్రాలకు అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులకు సౌకర్యవంతంగా, క్రమబద్ధంగా యూరియా పంపిణీ జరిగేలా ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రం ముందు తప్పనిసరిగా శామియానా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు స్పష్టంగా కనిపించే విధంగా పంపిణీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఒకే కౌంటర్ వద్ద రద్దీ ఏర్పడకుండా, ప్రతి కేంద్రంలో అవసరానికి అనుగుణంగా బహుళ కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

ప్రతి యూరియా విక్రయ కేంద్రంలో యూరియా బుకింగ్ యాప్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను స్పష్టంగా ప్రదర్శించాలన్నారు.

తద్వారా రైతులు సులభంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

విక్రయ కేంద్రాలకు యూరియా సరఫరా తగినంతగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అంతరాయం లేకుండా స్టాక్‌ను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రైతుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దని, అవసరమైన యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.

యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా చేపడతామని తెలిపారు.



# యువత క్రీడల్లో రాణించాలి

## బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( నమస్తే ఉదయం) యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. సోమవారం బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్. బోథ్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ... అలాగే యువత క్రీడా స్ఫూర్తి చాటలని ఎలాంటి గొడవలు లేకుండా స్నేహపూర్వక వాతావరణం లో మ్యాచ్ లు ఆడాలని ఆటలో గెలుపోటములు సహజం అన్నారు. నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దర్భతండా సర్పంచ్ ఆడే సీతారాం, అధికార ప్రతినిధి పసుల చంటి,ఆత్మ డైరెక్టర్ అబుద్,అభి రెడ్డి తదితరులు ఉన్నారు.

# అక్రమార్కుల చేతుల్లో ఆ 10శాతం భూమి.. దృష్టి పెట్టని అధికారులు



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం)గద్వాల మండలం గోనుపాడు శివారులో గల సర్వేనంబర్ 53/క/1, 53/క/2 లో గల వ్యవసాయ భూమిలో ప్రభుత్వ నిబంధనల వెంచర్ నిర్మించి సామాజిక అవసరాల నిమిత్తం గ్రామ పంచాయతీకి కేటాయించిన పది శాతం భూమిని కొందరు దర్జాగ కబ్జా చేశారు. అక్రమణకు గురైన 10% భూమి కబ్జాదారుల నుండి కాపాడల్సిన మండల అధికారులు పంచాయతీ కార్యదర్శి మొదట నోటీసులు ఇచ్చి ఆ తర్వాత చేతులు దులుపుకున్నట్లు అర్థమవుతోంది. పదిశాతం భూమిని రాజకీయ నాయకుల అండతో కబ్జాకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారు. నెలలు గడుస్తున్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వచ్చామా పోయామా అన్నట్లు 10శాతం ల్యాండ్ వద్దకు వెళ్లి పై కప్పును నామకే వాస్తే తొలగించారు. కాని ఇప్పటి వరకు పూర్తిగా తొలగించ లేదు. నెలలు గడుస్తున్న పూర్తి స్థాయిలో తొలగించేందుకు అధికారులు ముందుకు రాకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తోంది. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గోనుపాడు గ్రామ శివారులో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకో వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆస్తి పన్ను వడ్డీపై 90శాతం రాయితీ

## డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి



రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం) : ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి రాజేంద్రనగర్ సర్కిల్ సమగ్ర అభివృద్ధికి ప్రజలు దోహదం చేయాలని డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి కోరారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఆస్తి పన్ను వడ్డీపై 90శాతం రాయితీ ఉన్న నేపథ్యంలో ప్రజలు తమ ఆస్తి పన్నును చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో ఆ ఆర్థిక సంవత్సరంలో 283.88 కోట్ల ఆస్తిపన్ను ను వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 42.85 కోట్ల ఆస్తిపన్నును మాత్రమే వసూలు చేయడం జరిగిందన్నారు. సిబ్బంది ఆస్తి పన్ను వసూలు లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముందుకు సాగాలన్నారు. మొండి బకాయిలు ఉన్న గగన్ పహాడ్ లోని సుందర్ స్టీల్ రూ. 4 కోట్లు, పెలికాన్ రబ్బర్స్ రూ.50 లక్షలు, వీడీఓ టీసీ రూ. 50లక్షలు లాంటివి వెంటనే వసూలు చేయాలన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పదోన్నతులు

## మరో ముగ్గురికి ఇవ్వాలంటున్న ఉద్యోగులు


రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో సూపరింటెం డెంట్ గా పనిచేస్తున్న వి శ్రీనివాస్ కు పరిపాలన అధికారిగా పదోన్నతి కల్పిస్తు సిరిసిల్ల లోని బీజేఆర్ వ్యవసాయ కళాశాలకు బదిలీ చేశారు. సిరిసిల్ల లో ఏఓ గా పనిచేస్తున్న ఎం ఎ బేగ్ ను రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో గల అసిస్టెంట్ కంప్ట్రోలర్ (క్లెయిమ్స్) గా బదిలీ చేస్తు పదోన్నతి కల్పించారు. నూతన వ్యవసాయ కళాశాలలకు ఏఓ లను నియమిం చాలని, డిపార్టమెంటల్ ప్రమోషన్ కమిటీ ని ప్రకటించి అర్హత గల వారికి డిసెంబరు 31 లోగా ప్రమోషన్లు ఇవ్వాలనే శీర్షికతో పత్రికలలో లో సోమవారం ప్రచురిత మైన కథనానికి స్పందించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాజేంద్రనగర్ పరి పాలన కార్యాలయంలో అసిస్టెంట్ కంప్రోలర్ (క్లెయిమ్స్) గా పనిచేస్తున్న ఎ వి శివ కుమార్ ను అసిస్టెం ట్ రిజిస్ట్రార్ (టీచింగ్) గా ప్రమోషన్ కల్పించారు. ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సామ అమృత్రెడ్డి హర్షం వ్యక్త ం చేశారు. అదే మాదిరిగా నూతనంగా ఏర్పాటు చేసిన కొడంగల్, నల్గొండ, నిజామాబాద్ వ్యవసాయ కళాశాలలకు కూడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) లను నియమించాలని కోరారు.

# లిఫ్ట్ ప్రమాదంలో ఓ మహిళ మృతి

రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం) : లిఫ్ట్ లో పడి ఓ మహిళ దుర్మరణం చెం దారు. ఈ సంఘటన సోమవారం ఉదయం జరిగింది. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి... బండ్లగూడ లో నివాసం ఉండే అల్లుడు క్రిష్ణంరాజు ఇంటికి మామ లింగయ్య, అత్త మెరుగు లక్ష్మీ(60) రెండు రోజుల క్రితం వచ్చారు. అందరు బాగానే ఉన్నారు. సోమవారం మెరుగులక్ష్మీ, ఆమె భర్త లింగయ్య, మరో మహిళ తో కలసి బట్టలు ఆరేయడానికి పై అంతస్తుకు వెళ్లామని నాలుగో అంతస్తు లో లిఫ్ట్ ను నొక్కారు. లిఫ్ట్ క్రిందకు రాకముందే గ్రిల్స్ ను తెరిచారు. అది తెరుచుకోవడంతో నాలుగు అంతస్థుల పై నుంచి క్రిందకు పడ్డ మెరుగు లక్ష్మీ అక్కడిక్కడే దుర్మరణం చెందారు. తన కళ్లముందే భార్య లక్ష్మీ క్రింద పడి మరణించడంతో భర్త లింగయ్య బోరున విలపించారు. క్రిష్ణంరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్త చేస్తున్నారు.

# అనుమానస్పద స్థితిలో ఓ నవ వధువు మృతి

రాజేంద్రనగర్, డిసెంబరు 29 (నమస్తే ఉదయం): అనుమాన స్పద స్థితిలో ఓ నవ వధువు మృతి చెం దింది. ఫిట్స్ వచ్చి ఆమె చనిపోయిందని భర్త చెబుతుండగా, మహిళ తండ్రి, మేనత్త లు మాత్రం భర్త కొట్టి చంపాడని ఆరోపిస్తున్నారు. వివరాలు రాజేంద్రనగర్ పోలీసుల కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నారు. . రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోల్డెన్ హైట్స్ కాలనీ కి చెందిన రాజు కు నెల రోజుల క్రితం జూబ్లీహిల్స్ కు చెందిన ఐశ్వర్య(22) తో వివాహం జరిగింది. ఆదివారం రాజు, ఐశ్వర్య లు గోల్డెన్ హైట్స్ కాలనీ నుంచి జూబ్లీ హిల్స్ లో ఉండే అత్తగారింటికి వెళ్లారు. అక్కడ సంతోషంగా గడిపారు. సోమవారం తెల్లవారు జామున ఐదు గంటలకే లేచి ద్విచక్ర వాహనంపై జూబ్లీ హిల్స్ నుంచి గోల్డెన్ హైట్స్ కాలనీకి వచ్చారు. వాతావరణం చాలా చల్లగా ఉ ండటంతో ఐశ్వర్యకు ఫిట్స్ వచ్చి క్రింద పడి మరణించిందని భర్త రాజు తెలిపాడు. ఇదే విషయాన్ని అత్తగారింటికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. అయితే ఐశ్వర్య ను భర్త రాజు కొట్టి చంపాడని ఆమె తండ్రి లక్ష్మయ్య ఆరోపిస్తున్నాడు. లక్ష్మయ్యకు రెండు కళ్లు కనిపించడం లేదు. ఐశ్వర్య తల్లి మరణించింది. కట్నం ఇవ్వలేదనే కోపంతో తరచు కొట్టేవాడని తన కూతురు ఐశ్వర్య చెప్పేదని లక్ష్మయ్య చెప్పాడు. తన కూతురు మరణంపై అనుమానాలు ఉన్నాయన్నారు. మృతి చెందిన ఐశ్వర్య అన్న చింతల వెంకటేశ్ ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఎస్ఐ సుమన్ దర్యాప్తు చేస్తున్నారు.



ఐశ్వర్య

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

### టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం): జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా సోమవారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమరవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, ఇతర మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. జనగామ నియోజకవర్గంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి నియోజకవర్గ అభివృద్ధిలో ముందుకు పోతుంటే, గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు అవినీతి చేసిన ఘనత జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. అదేవిధంగా జనగామ నియోజకవర్గంలో కొందరిని మద్యం తాపిచ్చి పిచ్చికుక్కల్లాగా కాంగ్రెస్ నాయకుల పైన విమర్శలు చేసే విధంగా చేస్తున్న తీరును వారు ఎండగట్టారు. గత


మాట్లాడుతున్న పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

ప్రభుత్వంలో అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గానికి ఏమి చేశాడో తెలియజేయాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనేక కబ్జాలు, గొడవలు, అక్రమాలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులకున్నదన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి నీకు దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రా అప్పుడు మీ బలం ఏంటో మా బలం ఏంటో నిరూపిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలో ఈసారి డబ్బులు పంపిణీ చేయకుండా నిజాయితీగా పోటీలోకి దిగు అప్పుడు ఒకవేళ నువ్వు గెలిస్తే మా నాయకులు రాజకీయ సన్యాసం తీసుకుంటారని తెలిపారు .ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అధికార పార్టీకి ఎక్కువ సర్పంచులు గెలవగా, నిజాన్ని అబద్ధం గా చూపుతూ మేమే ఎక్కువ గెలిచామని బిఆర్ఎస్ సంకలు గుద్దుకుంటుందని అన్నారు. దొంగ సంతకాలు పెట్టుకుని వివిధ మండలాలలో సర్పంచ్ ఫోరంల అధ్యక్షులు గా బిఆర్ఎస్ సర్పంచ్లను చూపుతున్న తీరును తీవ్రంగా ఖండించారు. జనగామ నియోజకవర్గంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతనైతే అభివృద్ధిలో పాల్పంచుకో కానీ అనవసరమైన రాద్ధాంతాలు చేస్తే ప్రజలు తొందర్లో మీకు బుద్ధి చెప్పడం తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్, జనగామ, తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వాగలబోయిన యాదగిరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, సర్పంచులు చిర్ర సత్యనారాయణరెడ్డి, వల్లాల మల్లేశం , జేన్నపల్లి జనార్ధన్ రెడ్డి, కొమురయ్య, శ్రీధర్ గౌడ్, రాజు నాయక్, ఏఎంసి డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బోట్ల నర్సింగరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, మేడ శ్రీనివాస్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, భూపాల్ రెడ్డి,వంగాల మల్లారెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జమల్ షరీఫ్, ఇస్మాయిల్, రాజి రెడ్డి, కృష్ణ రెడ్డి, సుధాకర్, పత్తి నరేందర్, తాండ్ర ప్రవీణ్, అంబేద్కర్, రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత, నాయకులు విజయ్, ప్రవీణ్ , రఘు, రాజు, మున్నీ బేగం, లక్ష్మీ, వివిధ మండలాల, వివిధ గ్రామాల, వివిధ వార్డుల ముఖ్య కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.


జోగు అంజయ్య మాతృ మూర్తికి నివాళులు అర్పిస్తున్న బాలలక్ష్మి

## జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం): జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి. సోమవారం జిల్లా లోని లింగాలఘుపూర్ మండలం, వడ్డీచర్ల గ్రామానికి చేసిందిన జనగామ రచయితల సంఘం వ్యవస్థాపక కమిటీ ప్రధాన కార్యదర్శి, కవి జోగు అంజయ్య మాతృమూర్తి జోగు రాజమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొన్న బాలలక్ష్మి వారి కుటుంబాన్ని పరామర్శించి. మాతృమూర్తి కి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమం లో చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, ప్రముఖ గాయకులు జనగామ శంకర్, జనగామ రచయితల సంఘం అధ్యక్షుడు నక్క సురేష్, సాంబరాజు యాదగిరి, మాన్యపు భుజేందర్ , దేవసాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**జనగామలో పుట్టినరోజు వేడుకల్లో బిసి కమిషన్ మెంబర్ రంగు బాల లక్ష్మి**

ఉపాధ్యాయిని, కవయిత్రి, నటి కొట్టె శ్రీలత, శ్రీనివాస్ దంపతుల కూతురు యసీకశ్రీ మొదటి జన్మదిన వేడుకలు సోమవారం జనగామ వై ఎస్ ఎస్ ఆర్ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మెంబర్ రంగు బాల లక్ష్మి, శ్రీనివాస్ తో పాటు చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, కవులు కళాకారుల ఐక్య వేదిక జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, అభినందన సోషల్ కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, గొలుసుల నర్సయ్య, కవయిత్రి డా.మాదంశెట్టి వరూధిని, డిఒపి శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


పుట్టినరోజు వేడుకలలో


పోస్టర్ ను విడుదల చేస్తున్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్

## గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.పింకేష్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం): తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటనకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి ఇంచార్జ్ కలెక్టర్ పి.పింకేష్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్ని సీట్లు భర్తీ అయ్యేలా ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకునే విధంగా గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అందరూ విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిపోయిన ఖాళీలలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు. ఎస్సీ గురుకులంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్(బాలురు), జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ (బాలికలు), మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు మీ యొక్క దరఖాస్తుని https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలన్నారు. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు రుసుము : రూ.100 మాత్రమే, దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ : 21 జనవరి 2026. అన్ని పరీక్షలకు పరీక్ష నిర్వహణ తేదీ : 22 ఫిబ్రవరి 2026.

దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి పత్రాలు

1. కులము సర్టిఫికేటు నెంబరు,
2. ఆదాయము సర్టిఫికేటు నెంబరు,
3. ఆధార్ కార్డు నెంబరు,
4. బర్త్ సర్టిఫికేట్,
5. విద్యార్థి ఫోటో,

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) పి.బెన్ షాలోమ్, డీఎస్ఈ డివో డా.విక్రమ్, అసిస్టెంట్ బిసిడిఓ రవీందర్, బీసీ వెల్ఫేర్ డిసిఓ ఎ.శ్రీనివాస్, జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల డిసిఓ పి.శ్రీనివాసరావు, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్ట్ టీచర్ వేణుమాధవ్, జూనియర్ అసిస్టెంట్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.


నట్టల మందు వేస్తున్న బనుక శివరాజ్ యాదవ్

## శామీర్ పేట్ గ్రామంలో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి

### ప్రజా ప్రభుత్వంలో అనేక రకాలుగా పశుసంవర్ధక రంగాలలో అభివృద్ధి అయింది

### జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం): జనగామ మండలం, శామీర్ పేట్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని సర్పంచ్ గనిపాక వనిత మహేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో పశు సంవర్ధక శాఖ లో అనేక రకాలుగా మూగ జీవులకు, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి చెందింది అంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్నారు. తర్వాత మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నట్టల నివారణ మందులు పోయడం ద్వారా జీవలలో రోగానిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నరేందర్, పసరమాడ్ల పశు సంపద అధికారి హాఫిజ్, రైతులు గద్ద నర్సయ్య, మందా శ్రీనివాస్, నాయకులు బాల్నే సుధాకర్, పత్తి నరేందర్, జినుకల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు సర్టిఫికేట్లు అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం)గద్వాల్ లోని ప్రియ దర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో యూనిసెప్ మరియు అడోబ్ సాఫ్ట్ వేర్ కంపెన్నీ సంయుక్త నేతృత్వంలో లాక్ష్ ఫౌండేషన్ వారు 30రోజులుగా డిజైన్ ఫండమెంటల్స్ విత్ ఏఐ అడోబ్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించగా సోమవారం విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. మీనాక్షి లాక్ష్ ఫౌండేషన్ స్టేట్ హెడ్ ఏక స్వామి, కన్వీనర్ సమత, అధ్యాపక బృందం, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశికి ముస్తాబయిన ఆలయాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29( నమస్తే ఉదయం) వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి వేడుకలకు జోగుళాంబ గద్వాల జిల్లాలోని ప్రసిద్దిగాంచిన దేవాలయాలు మ్మస్తాబయ్యాయి.. గద్వాలలోని శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ ఆలయం, నదీ అగ్రహారం లోని శ్రీకళ్యాణలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, గంజిపేటలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయంతో పాటు కేటిదొడ్డి మండలం వెంకటాపురంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం, ఉత్తనూర్ లోని ధన్వంతరీ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయం వైకుంట ఏకాదశి సందర్భంగా ముక్కోటికి తరలివచ్చే భక్తులకు స్వామి వారి మూలవరుల దర్శనం, స్వామివారి వైకుంఠ(ఉత్తర) ద్వార దర్శనం కల్పించేందుకు భారీ ఏర్పాట్లతో సిద్ధమయ్యాయి. ఈ నెల 30వ తేదీన మంగళవారం ఉదయం 5.30గంటలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

**ఫలపుష్పాలతో సుందర అలంకరణ**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా గద్వాలలోని నదీఅగ్రహారంలో గల శ్రీకళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాని ముస్తాబు చేశారు. ఫల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వైకుంఠ ద్వార దర్శనం సంప్రదాయ పుష్పాలు, ఫలాలు, కట్ ఫ్లవర్స్తో ప్రధాన ఆలయాన్ని అలంకరించారు. అలాగే విద్యుత్ దీపకాంతులతో ఆలయాన్ని అలంకరించారు.



## బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డు అందుకున్న జిల్లా వాసి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం)కళపై ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించేందుకుగానూ తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్డీసీ) ఆధ్వర్యంలో 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' పేరిట లఘు చిత్రాలు, పాటలు పోటీలు నిర్వహించగా కేటిదొడ్డి మండలం ఉమిత్యాలకు చెందిన రమేష్ తీసిన సరస్సు జ్ఞాపకాలు లఘు చిత్రం ప్రథమ బహుమతికి ఎంపికైంది. సోమవారం హైదరబాద్ లో రవీంద్రభారతీలో ఈ అవార్డును రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు, దర్శకులు హరీష్ శంకర్ చేతుల మీదుగా అవార్డుతో పాటు, రూ.3లక్షల చెక్కును రమేష్ అందుకున్నారు.

# నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి





### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్.

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(నమస్తే ఉదయం) గద్వాలలో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాల ప్రారంభోత్సవం కు మిగిలి ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. సోమవారం గద్వాలలోని దౌదర్పల్లి సమీపంలో నిర్మించిన నర్సింగ్ కళాశాల భవనాలను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సింగ్ కళాశాల అకాడమిక్ బ్లాక్ బిల్డింగ్ వెనకాలే వసతి గృహ భవనాలు నిర్మించడంతో విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కళాశాల ముందు సిసి రహదారి నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం తదితర మిగిలి ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. జనవరిలో ప్రారంభోత్సవానికి త్వరలోనే తేదీ నిర్ణయించబడుతుందని, కాబట్టి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రారంభోత్సవ శిలాఫలకాల ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అతిథులకు ఆహ్వానాలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం 2026 - 27 విద్యా సంవత్సరంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి సమీపంలోని రెండు పడక గదుల ఇళ్ల వద్ద కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. నిబంధనల ప్రకారం 5 ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయనుండడంతో రెవెన్యూ అధికారులు కలెక్టర్ కు వివరాలు తెలియజేశారు. కేంద్రీయ విద్యాలయం భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తరగతులను పాత ఎస్పీ భవనంలో లేదా గద్వాల కేజీబీవీలో నిర్వహించేందుకు పరిశీలన చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఆర్ఐ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి: చామకూర భద్ర రెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్) డిసెంబర్ 29 ( నమస్తే ఉదయం ):- విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగాల్లో రాణించిన అన్ని రంగాల్లో విజయం చేకూరుతుందని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. సోమవారం జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ లో మల్లారెడ్డి ట్రస్ట్ సౌజన్యంతో యువజన సంఘం ఆధ్వర్యంలో గురుకుల్ గ్రౌండ్ లో గత నాలుగు రోజులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఘట్కేసర్ ప్రీమియం లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ శ్రీ చామకూర భద్ర రెడ్డి చేతుల మీదుగా అందించారు. విన్నర్స్ గురుకుల్ స్టార్స్, రన్నర్స్ పి.బి ఎస్ వారియర్స్ ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి విజయ్ ఆనంద్, ఘట్కేసర్ సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, బిక్షపతి గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు, క్రీడాకారులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను బిఆర్ఎస్ నాయకులు సాయినాథ్ గౌడ్..



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) డిసెంబర్ 29 ( నమస్తే ఉదయం): ప్రజలతో సంబంధాలు ఉన్న అధికారులు ఘట్కేసర్ సర్కిల్ అధికారిగా రావడం ఆనందదాయకమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ వాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలతో సంబంధాలు ఉన్న అధికారి ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా రావడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా గతంలో నాగారంలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన వాణి మేడం మళ్ళీ ఇదే ప్రాంతానికి పదోన్నతి ద్వారా డిప్యూటీ కమిషనర్ గా నియమింపబడడం పట్ల సాయినాథ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. నాగారం అభివృద్ధి పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని ఆయన డిప్యూటీ కమిషనర్ వాణి మేడంను కోరారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ వాణి మేడం మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టి అన్ని కాలనీలా అభివృద్ధికి చర్యలు చేపడతానని ఆమె తెలిపారు.



## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన పారిశ్రామికవేత్త భగవాన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఉప్పల్ నియోజకవర్గం) డిసెంబర్ 29 (నమస్తే ఉదయం) మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును ప్రముఖ పాదశ్రామిక వేత్త భగవాన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం

### బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఎంపిడిఓ రమేష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం ) మాసం అనిల్ తన తల్లి మాసం లక్ష్మీ జ్ఞాపకార్థకం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ స్థాపించి అమ్మ పేరు మీద సేవలు చేయడం చాలా గొప్ప విషయం అని బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ మరియు ఎంపిడిఓ రమేష్ అన్నారు సోమవారం మండల కేంద్రం లోని గ్రామపంచాయితీ కార్యాలయం లో పారిశుధ్య కార్మికులు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రమేష్, సర్పంచ్ అన్నపూర్ణ హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఎంపిడిఓ రమేష్ మాట్లాడుతూ ...మాసం అనిల్ యొక్క ప్రతి సేవ కార్యక్రమం లో నేను అతిథిగా వెళ్ళాను గత సంవత్సరం కూడా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఇలాగే మరిన్ని సేవలు చేయాలి అని తెలిపారు అలాగే ప్రతి కార్యక్రమం లో భాగస్వామ్యం అవుతా అని తెలిపారు. బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ మాట్లాడుతూ... మాసం అనిల్ నాకు చాలా పరిచయస్తుడు అని అనిల్ ప్రతి సేవా కార్యక్రమం చూస్తా అని చిన్న వయసులో తల్లి పేరు ఇలా పెద్ద పెద్ద సేవ కార్యక్రమాలు చేయడం గొప్ప అని తెలిపారు.ఇలాగే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలి అని సర్పంచ్ అయ్యాక నా మొదటి కార్యక్రమం ఇదే అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉ ప సర్పంచ్ పుంద్రు విజయ లక్ష్మీ, పంచాయితీ కార్యదర్శి అంజయ్య,మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ వార్డు సభ్యులు మేడిచెల్మ రూప ప్రవీణ్, కరిపే శ్రీనివాస్,బిట్లింగ్ గిరీష్ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కుట్టు మిషన్ నిర్వాహకురాలు శ్రీజ, సన్నీ రెడ్డి గ్రామపంచాయితీ సిబ్బంది కుట్టు మిషన్ శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు



## అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

### మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి

పటాన్ చెరు, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం)అమీన్ పూర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటి కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రదీప్ కుమార్ ను జిన్నారం మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి సోమవారం అమీన్ పూర్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తమ డివిజన్ పరిధిలోని అపరిష్కృతంగా ఉన్న సమస్యలు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమం లో బొల్లారం మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి,టి.సాయికిరణ్ రెడ్డి ,బీరప్ప యాదవ్,సతీష్ ముదిరాజ్,వి.శ్రీకాంత్ యాదవ్, బాచుపల్లి జైపాల్ రెడ్డి,పుండరికం, మాజీ ఎంపీటీసీలు యాదయ్య గౌడ్ ,అరూర్ రత్నం,నాయుడు,మాజీ వార్డు మెంబర్లు వి.కృష్ణ యాదవ్,సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీశైలం,మైలారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు అండగా పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్

### జాతీయస్థాయి ఖోఖో క్రీడలలో పాల్గొంటున్న తెలంగాణ జూనియర్ జట్టుకు సొంత నిధులచే ట్రాక్ సూట్ల పంపిణీ

పటాన్ చెరు, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం): క్రీడాకారులకు అండగా నిలుస్తూ క్రీడలపై తనకున్న మమకారాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు చాటుకున్నారు. త్వరలో కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా జరగనున్న జాతీయస్థాయి ఖోఖో జూనియర్స్ పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు లక్ష రూపాయలు సొంత నిధులచే 30 ట్రాక్ సూట్లను అందించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖోఖో జూనియర్స్ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరుని తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు.



## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

### సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు

పటాన్ చెరు, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం): బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్లో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. నేడు సిఐటియు ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి బొల్లారం డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరావు మాట్లాడుతూ... గత రెండు నెలలుగా బొల్లారం జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్లకు జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు,గత ఆరు ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్లకు ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించే విధంగా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ కార్మికులకు ఇచ్చే యూనిఫామ్, సబ్బులు నూనెలు ఇవ్వాలని అన్నారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో బి జయ రామ్, సురేందర్ రెడ్డి, మల్లేష్ మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్

## అభివృద్ధిలో బొల్లారం డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### డిప్యూటీ కమీషనర్ ప్రదీప్ కుమార్



పటాన్ చెరు, డిసెంబర్ 29 (నమస్తే ఉదయం): అభివృద్ధిలో బొల్లారం డివిజన్ ను ఆదర్శ పట్టణం గా తీర్చి దిద్దాతామని ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి హెచ్ ఎం సి అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ నియమితులైన ప్రదీప్ కుమార్ అన్నారు. సోమవారం ఉ దయం ఆరు గంటలకు ఆయన బొల్లారం డివిజన్ లో పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీ మధు, కార్యాలయ సిబ్బంది మహేందర్, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## చెన్నాపురం నుండి అంబేద్కర్ నగర్ వరకు ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి( జవహర్ నగర్ సర్కిల్ ) డిసెంబర్ 29 ( నమస్తే ఉదయం ):- చెన్నాపురం నుండి అంబేద్కర్ నగర్ వరకు ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని జింక నాగుల ముదిరాజ్ అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేన్నపురం వాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేన్నపురంలో లక్షకు పైచిలుకు జనాభా కలిగినటువంటి అంబేద్కర్ నగర్ నుండి చెన్నపురం వరకు 50 కాలనీలు ఉన్నప్పటికీ వాటిని చేన్నపురం కేంద్రంగా డివిజన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశామన్నారు. జవహర్ నగర్ గ్రామపంచాయతీ ఏర్పడక ముందే అంబేద్కర్ నగర్ చేన్నపురం కాలనీలు ఉన్నాయని వాటిని విస్మరించడం బాధగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ లో 150 డివిజన్ గా ఉండేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా డివిజన్లను ప్రవేశపెట్టడంతో చేన్నపురమును నిర్లక్ష్యంగా విస్మరించారని చేన్నపురం కాలనీలవాసులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేన్నపురంను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో మురికివాడల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. గత 30 ఏళ్లుగా అత్యధికంగా వెనుకబాటుకు గురైందని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు చేన్నపురం అంబేద్కర్ నగర్ కాలనీవాసులు డంపింగ్ యార్డ్ దుర్వాసనతో నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి చేన్నపురంను డివిజన్ చేయాలని విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జింక నాగుల్ ముదిరాజ్, సిద్దులు యాదవ్, అనిల్ ముదిరాజ్, గూడెల్లి సురేష్ ముదిరాజ్, దంతూరి శివకుమార్ గౌడ్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.




నూతన ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ ను సన్మానించిన బాబుల్ రెడ్డి నగర్ వాసులు

## మైలార్ దేవుపల్లి నూతన ఇన్స్పెక్టర్ సత్యనారాయణను సన్మానించిన సోమ శ్రీనివాస్ గుప్తా

రాజేంద్రనగర్, డిసెంబర్ 28 (నమస్తే ఉదయం) మైలార్ దేవు పల్లి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ ను జిహెచ్ఎంసి మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఇన్స్పెక్టర్ ను కలిసిన వారిలో ఎస్ ఐ నాయుడు, ఏ ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్,కిషోర్, జగన్, సురేష్, దుర్గాప్రసాద్ ,కృష్ణ ,,శ్రీనివాస్, జగ్గు తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ నగర్ నుండి శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ సర్కిల్ ) డిసెంబర్ 29 ( నమస్తే ఉదయం ):- అయ్యప్ప మాల ధరించడం అభినందనీయమని దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుండ్ల వెంకటేష్ అన్నారు. సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో జవహర్ నగర్ నుండి మండల దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుకుని రోడ్డు మార్గంలో శబరిమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రగుడ్ల వెంకటేశ్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్ ల సమక్షంలో శ్రీకాంత్ యాదవ్ గురుస్వామి నీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి యాదవ్, సత్యనారాయణ, మాట్లా శ్రీనివాస్ , రాజు , ఉపేందర్, శాగ నరసింహ , మిట్టు, అశోక్ యాదవ్, కృష్ణ యాదవ్, రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల్ సర్కిల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలి

### శాంతి శ్రీనివాసరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) డిసెంబర్ 29 (నమస్తే ఉదయం):- అల్వాల్ సర్కిల్‌లోని అన్ని కాలనీలా కృషి చేయాలని డిప్యూటీ కమిషనర్ కు విన్నవించామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల. శాంతి శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు డోలి రమేష్ తో కలిసి అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన భోగేశ్వరులను కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరణ్ గిరి, యాదగిరి గౌడ్, శోభన్ బాబు, రాజేందర్, అరుణ్, సాజిద్, వీణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733